30న రామతీర్థంలో గిరి ప్రదక్షిణ

- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

- రామతీర్థం సేవా పరిషత్ పిలుపు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 30వ తేదీన రామతీర్థంలో గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్టు రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకులు జ్యోతిప్రసాద్ తెలిపారు. సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో ప్రతీ ఏటా జరిగే గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ఈసారీ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. రామతీర్థం ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి 7.30 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనాలు వుంటాయని, శ్రీరామస్వామి వారి దర్శనం చేసుకోవచ్చునని చెప్పారు. తర్వాత కొండ మెట్ల వద్ద మెట్లోత్సవం నిర్వహించి, గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుందని తెలిపారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ ప్రధాన కార్యదర్శి తిరుమరెడ్డి శ్రీనివాసరావు, అర్చకులు నరసింహాచార్యులు, కిరణ్, గోపాలం, సూపరెంటెండెంట్ రామారావు పాల్గొన్నారు.

పలు గంజాయి కేసుల్లో నిందితుడు పఠాన్ బాషా అలీ పై పిట్ ఎన్డిపిఎస్ చట్టం ప్రయోగం

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ విజయనగరం జిల్లాలో గంజాయి రవాణాలో 'కింగ్‌పిన్'గా వ్యవహరిస్తూ నిందితుడిగా అరెస్టయిన శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస మండలం, కొత్తవీధికి చెందిన ప్రస్తుతం విజయనగరం పట్టణంలోని ఫూల్ బాగ్ లో నివాసం ఉంటున్న పఠాన్ బాషా అలీ (31 సం.లు) పై అత్యంత కఠినమైన పిట్ ఎన్‌డిపిఎస్' చట్టాన్ని ప్రయోగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా అతడిని నిర్బంధించి, విశాఖపట్నం కేంద్ర కారాగానికి తరలించామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.వివరాల్లోకి వెళితే %-% శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస మండలం, కొత్తవీధికి చెందిన ప్రస్తుతం విజయనగరం పట్టణంలోని ఫూల్ బాగ్ లో నివాసం ఉంటున్న పఠాన్ బాషా అలీ (31 సం.లు) చట్టం పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా, చెడు వ్యసనాలకు అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ వ్యవస్థీకృత నేరగాడిగా మారాడని పోలీసులు గుర్తించారు. గత నాలుగు సంవత్సరాల్లో విజయనగరం జిల్లా గంట్యాడ పోలీసు స్టేషనులో (1596.36 కిలోల) 1 గంజాయి కేసు, విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో (13.10 కిలోల) 2 గంజాయి కేసులు, బాపట్ల జిల్లా నిజాం పట్నం పోలీసు స్టేషనులో (1.5 కిలోల) 1 గంజాయి కేసులో (మొత్తం 4కేసులు) నిందితుడిగా అరెస్టు అయ్యాడన్నారు. పఠాన్ బాషా అలీ ప్రవర్తన సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా పఠాన్ బాషా అలీ (31 సం.లు)పై 'పిట్ ఎన్‌డిపిఎస్' చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ విజయనగరం 2వ పట్టణ పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని పరిశీలించి నిందితుడి ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి జిల్లా ఎస్పీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చాయన్నారు. నిందితుడు పఠాన్ బాషా అలీ పై ఇప్పటికే విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో సస్పెక్ట్ షీటు ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుడు పఠాన్ బాషా అలీని నిర్బంధించి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని జిల్లా తెలిపారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. నిందితుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీట్లు ప్రారంభించడం, పి.డి. యాక్టు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్బంధిస్తామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని, నేర ప్రవృత్తిని విడనాడాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏసు నామంలో రక్షణ పొందాలి...

మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఏసుప్రభు నామస్మరణతో ప్రతి ఒక్క భక్తులు రక్షణ పొందాలని మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. గురువారం నాడు క్రిస్టమస్ వేడుకల సందర్భంగా పట్టణంలోని ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ లో క్రిస్మస్ సంబరాల్లో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తో పాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. చీపురుపల్లి పట్టణం లోగల లిఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలి లో చర్చ్ కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు,సంఘ పెద్దలు ,పాస్టర్ ధర్మారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల కృష్ణ,గవిడి సురేష్, సంఘం పెద్దలు సత్యానారాయణ రెడ్డి , కిషోర్, బుజ్జి మాస్టర్, స్వయంకృషి దాలయ్యమహంతి ఉమా, తిరుమల పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలి

సీనియర్ సైకాలజిస్ట్ డా. ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో నేడు "వర్క్ ఓరియెంటేషన్ మరియు సైకాలజికల్ వెల్‌నెస్" అంశంపై ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డా. ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణలో ఉన్న సుమారు 500 మంది పోలీస్ ట్రైనీ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పోలీస్ వృత్తిలో నిరంతరం ఎదురయ్యే ఒత్తిడి, ప్రమాదకర పరిస్థితులు, ప్రజలతో పరస్పర వ్యవహారాలు, విధి నిర్వహణలో నిబద్ధత, మానసిక సమతుల్యం అత్యంత కీలకమని వివరించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించడం, ఒత్తిడిని సానుకూల శక్తిగా మార్చుకోవడం, ఆత్మనియంత్రణ, నిర్ణయాత్మక ధైర్యం, భావోద్వేగ బలహీనతలను గుర్తించి అధిగమించడం, బృందపనిలో సహకారం, సేవాభావంతో విధులు నిర్వహించడం వంటి అంశాలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. మానసిక ఆరోగ్యం బలంగా ఉన్నప్పుడే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. అనంతరం మహిళా పోలీస్ ట్రైనీల మానసిక ఆరోగ్య స్థితిని అంచనా వేసేందుకు సైకోమెట్రిక్ పరీక్ష నిర్వహించి, అవసరమైన కౌన్సెలింగ్ సూచనలు సలహాలను అందించారు. పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ రామచంద్ర రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అప్పారావు, సీఐ మంగవేణి, ఆర్ఐ గ్రౌండ్ ఆఫీసర్ శ్రీరామ్, డ్యూటీ ఆఫీసర్ ధర్మారావు, అసిస్టెంట్ డ్రిల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు మంత్రి కొండపల్లి సత్కారం

- పార్టీని అభివృద్ధిపథంలో నడిపించాలి

- కార్యకర్తలకు పార్టీని, ప్రభుత్వ పథకాలను చేరువ చేయాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లాకు నూతనంగా రెండోసారి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష స్థానానికి ఎన్నికైన కిమిడి నాగార్జున, మొదటిసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రసాదుల వరప్రసాద్ల పదవీకాలంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధి పథంలో పయనించాలని, తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న సామాన్య ప్రజానీకానికి మేలు జరిగేలా తమ చర్యలుండాలని రాష్ట్ర సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఎన్నికైన అన్ని జిల్లాల కార్యవర్గాలను ప్రకటిస్తూ అధికారికంగా ప్రకటన వెలువరించిన విషయం తెలిసిందే. విజయనగరం జిల్లాకు జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల వరప్రసాద్ గురువారం మంత్రి కొడపల్లి శ్రీనివాస్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. అనంతరం జిల్లాలో పార్టీ పరిస్థితి భవిష్యత్తులో పార్టీ అభివ ృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు కార్యకర్తలకు దగ్గర చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారితో మంత్రి చర్చించారు. రాష్ట్రంలోనే ఏడు స్థానాలకు ఏడుస్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసంస్థలు చేసుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తమ సిద్ధంగా ఉన్నామని, జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే పథకాలన్నింటిలో పార్టీ క్యాడర్ కు ప్రథమ ప్రాధాన్యత దక్కేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా వారికి సూచించారు. తాము పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వాటిని వినియోగించుకొని జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.. జిల్లా అధ్యక్షుడిగా కిమిడి నాగార్జున సారథ్యంలో గత ఎన్నికలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన నేపథ్యంలో భవిష్యత్తులోనూ పార్టీ ఇదే రకమైన ఫలితాలను రాబట్టాలని అందుకు శక్తివంచన లేకుండా జిల్లా పార్టీ యంత్రాంగం, ఎమ్మెల్యేలు,మంత్రులు కలిసి పనిచేద్దామని మంత్రి సూచించారు. పార్టీ పార్టీ క్యాడర్ కు న్యాయం చేసే విషయంలో మంత్రి స్పందన పట్ల పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వీరితోపాటు గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

- ఆటోలకు నెంబర్లు తప్పనిసరి

- డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: ఎస్పీ ఆదేశాలు మేరకు డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు బుధవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల ప్రవర్తించవలసిన తీరు తదితర వివరాలను వారికి వివరించారు మండలం నుండి విజయనగరం పట్టణం లోనికి వెళ్తున్న ప్రతీ ఒక్క ఆటో/మ్యాక్సీ క్యాబ్ వాహనాలకు సీరియల్ నెంబర్ ఉండాలని తెలియజేస్తూ చింతలవలస ఆటో స్టాండ్ వారికి సీరియల్ కేటాయించి వారితోనే స్టిక్కరింగ్స్ చేయించి అనంతరం రోడ్డు ప్రమాదాలు పట్ల జాగ్రత్తలు, పాసింజర్స్ పట్ల గౌరవంగా మెలగాలని తెలియజేస్తూ ఆటో డ్రైవర్స్ ఎలాంటి అవాంచనీయ క్రైమ్ లో మీ పాత్ర ఉన్నట్లయితే సీరియస్ గా తీసుకొని కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించడం మరీ ముఖ్యంగా గంజాయి తో ఆటో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై సన్యాసినాయుడు పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు మృతికి ఎంపీ కలిశెట్టి సంతాపం

విశాలాంధ్ర-రామభద్రపురం: సాలూరు మాజీ సమితి అధ్యక్షు లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట తిరుపతి రావు మృతికి పార్లమెంట్ సభ్యులు కలిషెట్టి అప్పల నాయుడు సంతాపము వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం బుసాయ వలస లో గంట స్వగృహం నందు కుటుంబ సభ్యులను ఓదార్చారు. గంట మృది స్వభావానీ కొనియాడారు. ఈయన వెంట జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ మడక తిరుపతిరావు. తెలుగు యువత అధ్యక్షులు ముల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ప్రజల కోసం పనిచేయాలని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు పిలుపు నిచ్చారు. విజయనగరం పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా నియమితులైన వెంపడాపు రమణమూర్తి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి శ్రీమతి ముల్లు రమాదేవి గురువారం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు,చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రం ప్రగతి పథంలో సాగుతోందన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో నూతన నాయకత్వం చురుకైన పాత్ర పోషించాలని కోరారు.తమపై నమ్మకం ఉంచి పదవులు అప్పగించిన అధిష్టానానికి, సహకరించిన ఎమ్మెల్యే కళావెంకటరావు గారికి రమణమూర్తి, రమాదేవి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండలం మరియు చీపురుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధిగా అప్పల రామిరెడ్డి

విశాలాంధ్ర-భోగాపురం : తెలుగుదేశం జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా మండలానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు నీలాపు అప్పల రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి, విజయనగరం జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించిన ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీపై ఆయనకు ఉన్న దూరదృష్టి, నాయకత్వం నాకు స్ఫూర్తిదాయకం. అలాగే నన్ను ప్రోత్సహించి మార్గనిర్దేశం చేసిన భోగాపురం మండలం టీడీపీ అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ, నాలుగు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ, పార్టీ అధినేతల ఆశయాలకు అనుగుణంగా టీడీపీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిబద్ధతతో కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా పనిచేస్తానన్నారు.

అంత్యక్రియలకు కోట్ల రఘు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: భోగాపురం మండలం ముంజరు గ్రామానికి చెందిన దేభారికి రాముడు(65) బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొవ్వాడ గ్రామ జనసేన సర్పంచ్ కోట్ల రఘు గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారు కడు పేదవారని తెలుసుకుని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తమ వంతుగా రూ.20 వేల నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కోట్ల రఘుకు కృతజ్ఞతలు తెలిపారు.

రైస్ మిల్లులను తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలంలోని తహసీల్దార్ నీలకంటేశ్వర్ రెడ్డి. కనకదుర్గ రైస్ మిల్ రావివలస మరియు శ్రీ సూర్య రాజా రైస్‌మిల్ సిరిపురం మిల్లులను గంట్యాడ తాసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. వరి ధాన్యంతో వచ్చినటువంటి వాహనాలను వెంటనే కస్టోడియం ఆఫీసర్లు అనుమతించి ధాన్యాన్ని నిబంధనల మేరకు మిల్లర్ కి అందజేయాలని అన్నారు.

కౌముదీ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- శృంగవరపు కోట(రూరల్): పట్టణంలో మోహంతీస్ కౌముదీ గ్లోబల్ స్కూల్లో క్రిస్టస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు శాంతి మహంతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నర్సరీ నుంచి ప్రైమరీ తరగతుల వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందమైన క్రిస్మస్ సందేశాలు, న ృత్య ప్రదర్శనలు, క్యారోల్స్ ద్వారా అలరించారు. ప్రేమ, దయ, ఐక్యత వంటి గుణాల ప్రాముఖ్యతను పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. విద్యార్థుల చురుకైన ప్రదర్శనలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో ఈ క్రిస్టస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడును ఎంపీ కలిశెట్టి పరామర్శ

విశాలాంధ్ర-బాడంగి: బాడంగి మండలం, ముగడ గ్రామంలో బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు నివాసంలో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గురువారం పరామర్శించారు. ఇటీవల లక్ష్మునాయుడు మాతృమూర్తి శ్రీమతి సత్యవతి గారు స్వర్గస్థులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంపీ ఆమె చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మునాయుడు, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు, లచ్చుపతుల ఈశ్వరరావు తోపాటు పలువురు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా కొమ్మినేని

విశాలాంధ్ర-జామి: విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ అధికారిక ప్రతినిధిగా మండలంలోని విజినిగిరి గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు ని నియమించారు. గజపతి నగర అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కోటాలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించడం జరిగింది. మన రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ, మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా విజయనగరం లోని అయన క్యాంపు కార్యాలయంలో ధ్రువపత్రం గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు కొండపల్లి కొండబాబు,గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు సత్తిబాబు కొండపల్లి భాస్కరనాయుడు, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రంది అర్జున్ మహేష్, జామి మండల పార్టీ అధ్యక్షులు పోలుపర్తి స్వామి నాయుడు , ప్రధాన కార్యదర్శి దనియాల పైడి రాజు , కొత్తలి సూర్యరావు , ఎన్నింటి అప్పలరాజు , శ్రీ బండారు జగన్నాథ రావు , తాట్రాజు సన్యాసి అప్పారావు , మజ్జి వెంకట సత్యనారాయణ ఇతర టీడీపీ పార్టీ నాయకులు దుశ్శాలువ తో శ్రీనివాస రావు ను సత్కరించడం జరిగింది..

పెదమానాపురం చర్చి లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలో గల పెదమానాపురం గ్రామంలో స్థానిక ఆర్.సి.యం చర్చి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. 24 రాత్రి నుండి 25 సాయంత్రం వరకు ఈ వేడుకలు జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాదిగా క్రైస్తవ విశ్వాసులు వచ్చి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్.సి.యం చర్చి కాపరి రెవరెండ్" ఫాదర్:సాగర్, దేవుడు మానవాళిపై చూపించు ప్రేమే క్రిస్మస్ దేవుడే మానవుడిగా జన్మించిన వేళ ప్రపంచమంతా శాంతి సమాధానాలు మత విద్వేషాలు లేకుండా ఉండాలని బోధించారు. అనంతరము గ్రామంలో ఉన్న పెద్దలకు ప్రజలకు ఆయన స్వీట్స్ పంచుతూ,శుభాకాంక్షలు తెలియజేశారు.

బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్ర రాయ్

విశాలాంధ్ర-బొబ్బిలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చీకటి మానవేంద్ర రాయ్ బొబ్బిలిలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) న్యాయమూర్తి కి ఘన స్వాగతం పలికారు..ఆలయ పండితుల వేదోచ్చారణ నడుమ స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బేబీనాయన ఆలయ విశిష్టతను, పూర్వ చరిత్రను న్యాయ మూర్తి కి వివరించారు.. అనంతరం, వేదపండితుల ఆశీర్వాదం అందించారు. ఈ సందరేగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఎంతో ప్రాముఖ్యత ఉన్న బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఎమ్మెల్యే బేబీనాయన దగ్గరుండి ఆలయ విశిష్టతను వివరిస్తూ ప్రత్యేక పూజలు చేయించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఏపి హైకోర్టు న్యాయమూర్తి తో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి బబిత, బొబ్బిలి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రోహిణి రావు , పార్వతీపురం 2వ అదనపు జిల్లా జడ్జి దామోదర్ రావు, ఏపీపీ గంటి గోపాల కృష్ణశర్మ, తహసీల్దార్ ఎం.శ్రీను, పట్టణ సీఐ కె.సతీష్ కూమార్ , బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి : కర్రోతు బంగార్రాజు..



విశాలాంధ్ర-భోగాపురం : తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఐక్యతతో,సమన్వయంతో పనిచేయాలని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు పిలుపునిచ్చారు.పోలిపల్లి గ్రామంలోని తన స్వగృహంలో ఇటీవల టీడీపీ విజయనగరం పార్లమెంట్ కమిటీలో నూతనంగా నియమితులైన పార్లమెంట్ అధికార ప్రతినిధి తాడ్డీ సత్యన్నారాయణ, కార్యదర్శి చందక గౌరీ మర్యాదపూర్వకంగా గురువారం బంగార్రాజు ను కలిశారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన నేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసే వారిని వారికి పార్టీ గుర్తిస్తుందని అన్నారు. అందుకే అందరూ పార్టీ మూల సిద్ధాంతాలు కట్టుబడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మండల అప్పారావు, చందక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అతివేగం ప్రాణం తీసింది నుజ్జయిన కారు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: అతివేగం మరో నిండు ప్రాణాన్ని బలిగొంది. జాతీయ రహదారిపై ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా కారు నడపడం ప్రాణాంతకంగా మారింది. పూసపాటిరేగ మండలం గునపరెడ్డిపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చీపురుపల్లి నుంచి కారులో విశాఖపట్నం అక్కయ్యపాలెంలోని తన నివాసానికి వెళ్తున్న పసుపులేటి దక్షిణమూర్తి(58) అతివేగంగా కారు నడుపుతూ ముందుగా వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జయి దక్షిణమూర్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఆయనను సుందరపేట సీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మ ృతుడి కుమారుడు పసుపులేటి రఘువీర్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. పూసపాటి మండలం జాతీయ రహదారిపై ఇదే ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరగడానికి గల కారణం మాత్రం తెలియడం లేదు అని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా అటల్ బీహార్ వాజ్ పేయి శత జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: భారతరత్న దివంగత అటల్ బీహార్ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా విజయనగరం జిల్లా, సారిక గ్రామంలో మండల కన్వీనర్ బోడసింగి నారాయణరావు ఆధ్వర్యంలో కుసుమంచి ఫౌండేషన్ ద్వారా ముసలివారికి రగ్గులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు లోకాభి రామకోటి , రాయవరపు ఆదిలక్ష్మి , సీనియర్ నాయకుల గ్రంధి కృష్ణమూర్తి , గ్రామ జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్ : క్రీస్తు బోధ నలు అందరికి ఆచరణీయమని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను తెలిపారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా సిమ్స్ బాపిస్ట్ చర్చ్ లో జరిగిన వేడుకలుకు ఆయన ముఖ్య అతిధిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు తనని నమ్ముకున్న వ్యక్తులు కోసం ప్రాణాలు కూడా విడిచారు అని తెలిపారు. విజయనగరం సిమ్స్ బాపిస్ట్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలుకు హాజరు అవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చర్చ్‌లో ప్రేత్యేక ప్రార్ధనలు, గీతాలు ఆలపించారు. కార్యక్ర మంలో ఆర్.ఎస్. జాన్, మత పెద్దలు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.ఆర్. ట్రస్టు ఆధ్వర్యంలో చీరల పంపిణీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల : జరజాపుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బి.సి. కాలనీలో రిలీఫ్ రిస్క్ అండ్ రీస్టోర్ (ఆర్.ఆర్.ఆర్.) చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 30 మంది పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఆర్.ఆర్.ఆర్. ట్రస్టును ఏర్పాటు చేశామని ట్రస్టు చైర్మన్ శిర్ల శ్యామ్ సన్, వైస్ చైర్మన్ శిర్ల సైమన్ తెలిపారు. సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్థానిక సంఘ సేవకులు, ట్రస్టు ప్రాజెక్టు డైరెక్టర్ సత్తాల ఉదయకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్ నారాయణ మూర్తి, మహిళా మండలి అధ్యక్షురాలు హైమావతి, టీడీపీ యువజన నేత దుర్గారావు, వైసీపీ సీపీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు.

ప్రపంచ దేశాలన్నీ జరుపుకునే పండుగ క్రిస్మస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రపంచ దేశాలన్నీ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని క్రిస్మస్ ఒక మహాద్భుతం అని రెవ బీఎం రాజు అన్నారు. స్థానిక మరనాత విశ్వాస సమాజం ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పుట్టుక ఎంతో మేలని

దీవెన తీసుకు వచ్చిందన్నారు. దేవుని స్వరూపం కలిగి దేవుడు తో సమానంగా ఉండుట భాగ్యం కాదని నీకు నాకు రక్షణ కోసం జన్మించాడన్నారు. సమర్పణ త్యాగం లేని క్రైస్తవ జీవితం వ్యర్థమని క్రీస్తు ఏసునకు కలిగి మనస్సు కలిగి ఉండాలన్నారు.అంతటి భాగ్యాన్ని వదలి ఆయన వస్తే నీ పాపాలు నువ్వు వదలదడం లేదన్నారు. విడిచి పెట్ట వలసినవి విడిచిపెట్టకపోతే ఎన్ని క్రిస్మస్‌లు చేసుకున్న వ్యర్థమేనన్నారు. నిన్ను, నన్ను ఉన్నత స్థితిలో ఉంచడానికి ఆయన జన్మించారన్నారు. అలాగే చిన్నారులు క్రిస్మస్ గీతాలకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్వయర్ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అలాగే కేండల్ సర్వీసు చేశారు.

కొత్తమజ్జిపేటలో

స్థానిక వి.టి.అగ్రహారంలో కొత్త మజ్జిపేటలో ఎన్.టి.సి. చర్చి ఆవరణలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారని చర్చి పాస్టర్ ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డా. పి. ప్రేమానందం తెలియజేసారు. రెవ జాన్ వెస్లీ యేసుక్రీస్తు ప్రేమామయుడు అని రోగులను స్వస్థపరచువాడని, ప్రజలకు శాంతి మార్గాన్ని తెలియచేయాడని ఆయన మార్గములో నడుచుకొనువారికి జీవ మార్గములో నడిపిస్థాడని తెలియచేసారు.

ముఖ్య అతిదిగా పాల్గొనిన 36వ డివిజన్ కార్పొరేటర్ బాలి పద్మావతి మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచానికి ప్రేమ, త్యాగము, క్షమాపణ అనే గుణాలను నేర్పించి సమాజాన్ని మంచి మార్గములో అందరికి ఆదర్శనీయుడైనాడన్నారు. అనంతరం విజయ ప్రేమానందం క్యాండిల్ వెలిగించి కేక్ కట్ చేశారు. బ్రదర్ బండి వినయ్ నిరుపేదలకు దుప్పట్లు పంచారు. కార్యక్రమము లో పాల్గొనిన జిల్లా క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ రెవ. ఎస్. మధు, 43 వ కార్పొరేటర్. పట్నాన పైడి రాజు, రెవ.డి.ఎలీషా, రెవ.జి.రవి తేజ, శుభాకాంక్షలు తెలియచేసారు. ఎన్. టీ. సి. చర్చి యూత్, సండే స్కూల్ చిల్డ్రన్ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో బాలి కృష్ణారావు, స్థానిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రామభద్రపురం: మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో గురువారం క్రిస్మస్ వేడుకలు చర్చి ఫాదర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా యేసుక్రీస్తు కీర్తనలను ఆలపించారు. వివేకుజాము నుంచే కొవ్వొత్తులతో పురవీధులలో క్రైస్తవులు తిరుగుతూ ఏసుకు సంబంధించిన కీర్తనలు పాడుతూ గ్రామాలలో సందడి చేశారు. అలాగే మండల కేంద్రంలో బైపాస్ జంక్షన్ వద్ద ఉన్న చర్చిలో ఫాదర్ చంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.

వంగర: మండలంలో కొట్టిశ గ్రామంలో క్రిస్మస్ వేడుకలను కొట్టిశ సంఘం పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి సురేష్ ముఖర్జీ కేక్ కట్ చేసిన వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం కరుణకు ప్రతీకగా పేర్కొన్నారు. ప్రజాసేవే మతమని బైబుల్ చెబుతుందన్నారు. అందుకే మహనీయురాలు మదర్ తెరిసా ఆ విధంగా సేవలందించి మానవుల్లోనే దేవుడిని చూసి ఎవరు చేయలేని సేవ చేసి అసలైన జీసస్‌కి నిర్వచనం ఇచ్చారన్నారు. ఈ

కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు వై.వాసు నాయుడు, సంఘం పెద్దలు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: స్థానిక బాప్టిస్ట్ చర్చ్‌లో మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక

ప్రార్థనలు చేపట్టగా, పాస్టర్ ఆర్.దాసుబాబు యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, సన్మార్గం గురించి సందేశమిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజాం: రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి డా.తలే రాజేష్, డా.మాధవీలత రాజాం ఆర్.సి.యం చర్చ్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. వారికి ఫాథర్ ఐజాక్ ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా డా.తలే రాజేష్ మాట్లాడుతూ "ప్రతి వ్యక్తికి తన మతాన్ని ఎన్నుకునే స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛగా ఆలోచించే, స్వేచ్ఛగా నమ్మే హక్కు ప్రతి ఒక్కరికీ

ఉందనీ, ఈ క్రిస్మస్ సందర్భంగా యేసు ప్రభువు ప్రసాదించే ప్రేమ, కరుణ, శాంతి, సంతోషం మీ హృదయాల్లో, మీ ఇళ్లలో, మీ ప్రయాణంలో ఎల్లప్పుడూ వెలిగే దీపాల్లా ప్రకాశించాలని మనస్ఫూర్తిగా కోరారు. ప్రేమను పంచుతూ, మనసులను కలుపుతూ, మానవత్వాన్ని నిలబెట్టే క్రిస్మస్ యొక్క నిజమైన సారాంశాన్ని మనం కలిసి జరుపుకుందామన్నారు. మన దేశంలో ఉన్న అన్ని మతాలను గౌరవంగా చూడాలని వేరే మతాలు వారి మనోభావాలకు భంగం కలగకుండా ప్రజలు అందరు మెలగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన పెద్దలకు, సంఘ సేవకులకు క్రిస్టియన్ కుటుంబ సభ్యులకు, పట్టణ ప్రజలుకు, వైఎస్ఆర్సిపి నాయకులకు మరొకసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

గాయత్రి కాలనీలో

గాయత్రికాలనీ మెయిన్ రోడ్డులో హెూసన్నా అపొస్తిలిక్ మినిస్ట్రీస్ వారి

మహా దేవుడు యేసయ్య ప్రార్థన మందిరంలో బ్రదర్ పాస్టర్ రత్న కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. సంబరాలు వేడుకగా చిన్నారులు క్రిస్మస్ నృత్యాలు, క్రిస్మస్ ప్రత్యేక పాటలతో క్రొవ్వొత్తుల కాంతులలో ఏసుక్రీస్తుని ఆరాధించారు. పలు వీధుల్లో క్రిస్మస్ కేకులు పంచిపెట్టి కొంతమంది వృద్ధులకు పేదవాళ్లకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సంబరాలల్లో హెూసన్నా అపోస్తులిక్ మినిస్ట్రీస్ సంఘ సభ్యులతో పాటు గురువారం లోచర్ల, ఆమిటి, సీతారాంపురం అరసాడ గ్రామాల నుండి క్రిస్మస్ వేడుకలకు అనేకమంది క్రైస్తవులు హాజరయ్యారు.

వాగ్దేవి విద్యా సంస్థల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కొత్తవలస: కొత్తవలస మండలం, తుమ్మికాపల్లి వద్ద నున్న వాగ్దేవి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రాంగణంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వాగ్దేవి విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు, కాలేజ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తవలస సీఐ షణ్ముఖరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సందేశం అందించారు. విద్యార్థులు నిర్వహించిన ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథి సీఐ శణ్ముఖరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు మంచి విలువలు, సమాజంపై బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు మాట్లాడుతూ వాగ్దేవి విద్యా సంస్థలు విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాయని, ఇటువంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, మానవీయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సందడిగా గడిపారు. సిఐ షణ్ముఖరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ సతీష్, రాజ్ కుమార్, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలో క్రిస్టమస్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినంగా వర్ధిల్లుతుందని భావనతో

ఈ పండుగను వారంతా ఘనంగా నిర్వహించుకున్నారు. ముగడ, కోడూరు, మల్లంపేట, హరిజన పాల్తేరు తదితర గ్రామాల్లో క్రిస్టియన్స్ తెల్లవారుజాము నుంచి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫాదర్ లో మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవరిమనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా ఏసు ప్రభువు నిరూపించారని తెలిపారు. క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ,గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకోవాలని కోరారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రత్యేక ప్రార్థనలతో ప్రార్థించారు.

నేడు ప్రజా సమస్యలపై గ్రీవెన్స్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 26న ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె. కె.రంగారావు (బేబీ నాయన) గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. 26వ తేదీ ఉదయం గంటల 9:30 లు నుంచి గం. 12:30 వరకు వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించి వినతులను స్వీకరించనున్నారు.

టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

విశాలాంధ్ర.రాజాం: మాజీ మంత్రి, టీడీపీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజక వర్గం నుంచి ప్రజలు 20కి పైగా వినతులు ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రజల సమస్యలను వినతుల ద్వారా తీసుకొని ఒక్కొక్కటిగా వింటూ వాటి సమస్యలను పరిష్కరిస్తామ న్నారు. గతంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో 90శాతంకు పైగా సమస్యలు పరిష్కారం చేశామని ఎమ్మెల్యే కోండ్రు అన్నారు.

అనంతరం "కార్యకర్తే అధినేత" కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గురువాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, లచ్చుభక్తుల కృష్ణమూర్తి, మద్దు హరినాథ్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-చీపురుపల్లి:. చీపురుపల్లి పట్టణంలోని జి.అగ్రహారంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పూర్ణ పుష్కలాంబా సమేత అయ్యప్ప స్వామి వారి సన్నిదాన నిర్మాణ కార్యక్రమానికి చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్ దంపతులు 10000 విరాళాన్ని గురువారం నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బురాడ గురునాయడు, వార్డ్ మెంబర్ బురాడ మహేష్, వార్డ్ మెంబర్ తలచిట్ల రాము, గురుస్వామీ జి.సంతు, సీర రవి, బొత్స మధు, ఎం.కాశీ, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి

తహశీల్దార్ ఎం.శ్రీను

విశాలాంధ్ర - బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైస్ మిల్లులకు పంపిస్తున్న ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ వేగవంతం చేయడానికి మిల్లులో యాజమాన్యాలు చర్యలు చేపట్టాలని అన్లోడింగ్ చేయకుండా నిర్లక్ష్యం చేసిన యాజమాన్యాలపై చర్యలు తప్పవని తహశీల్దార్ ఎం.శ్రీను హెచ్చరించారు. మండలం కలవరి గ్రామంలో శ్రీ శ్రీనివాస న్యూ ఎంఆర్ఎం రైస్ మిల్లు వద్ద ట్రక్ సీట్లో ఒకేసారి ఎక్కువగా రావడంతో కళాసీలు తక్కువ మంది ఉండడంతో ట్రక్ సీట్లు జనరేటర్ కావడానికి కొంత సమయం ఆలస్యం కావడంతో వాహనాలు లోడింగ్‌తో ఉండిపోవడంతో తహశీల్దార్ ఎం.శ్రీను స్పందించారు. కలవరాయి మిల్లు వద్దకు చేరుకొని అన్లోడింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. వెంటనే ధాన్యం అన్లోడింగ్ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. తహశీల్దార్ ఎం శ్రీను వెంట సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీడీపీ పార్టీ ట్రెజరీగా గోవిందు రాజు

విశాలాంధ్ర -బాడంగి: విజయనగరం పార్లమెంటు టీడీపీ జిల్లా ట్రెజరీగా అడ్డా గోవిందరాజును నియమించడం పట్ల మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలం కోడూరు గ్రామానికి చెందిన గోవిందరాజు టీడీపీ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వారికి టీడీపీ సముచిత స్థానాన్ని ఇవ్వడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అతిపెద్ద గ్రామమైన కోడూరు గ్రామానికి చెందిన వ్యక్తిని గుర్తించడం అభినందనీయమని టీడీపీ అధ్యక్షుడు తెంటు రవిబాబుతోపాటు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ టీడీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి తనకు దక్కే విధంగా కృషి చేసిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, చైర్మన్ తెంటు లక్ష్మునాయుడుతోపాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

విజయనగరం టీడీపీ పార్లమెంట్ స్పోక్స్ పర్సన్‌గా మృగసాల రమేష్

విశాలాంధ్ర - చీపురుపల్లి: విజయనగరం జిల్లా టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ స్పోక్స్ పర్సన్‌గా చీపురుపల్లి మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన మృగశాల రమేష్‌ని నియమిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి సమాచారం అందినట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటు స్పోక్స్ పర్సన్‌గా ఎంపికైన మృగశాల రమేష్‌కి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు వై. జంక్షన్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప్పలపాటి రాజేష్ వర్మ మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య విలువలు, సమన్వయ రాజకీయాలకు ఆయన చేసిన సేవలు విశేషమైనవన్నారు. వాజపేయి ఆశయాలు నేటికీ దేశానికి మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా కెంగువ

విశాలాంధ్ర - మెరకముడిదాం: విజయనగరం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడిగా బైరిపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కెంగువ ధనంజయను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. సామాన్య కార్యకర్త నుండి సర్పంచ్‌గా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ధనంజయను చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, సీనియర్ నాయకులు కోట్ల మోతిలాల్ నాయుడు, ఏ ఎం సి చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్, మండల పార్టీ కార్యవర్గం, పిఎసిఎస్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ధనుంజయ కు అభినందనలు తెలిపారు ధనుంజయ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

బెల్ట్ షాపులను ఉపేక్షించేది లేదు

ఎక్సైజ్ ఎస్ఐ రవికుమార్

విశాలాంధ్ర - పూసపాటి రేగ: అనధికార మద్యం దుకాణాలు (బెల్ట్ షాపులు) నిర్మూలనలో భాగంగా బుధవారం పూసపాటిరేగ మండలం పూసపాటిరేగ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. అతని వద్ద 180 ఎంఎల్ పరిమాణం గల 08 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అనధికార మద్యం దుకాణాలు నిర్వహించడాన్ని, ప్రోత్సహించడాన్ని సహించేది లేదని భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి. రవికుమార్ స్పష్టం చేశారు. బెల్ట్ షాపులపై సమాచారం తెలిసిన వారు భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనధికార మద్యం దుకాణాల వద్ద మద్యం కొనుగోలు చేసి సేవించడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు కేవలం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న అధికార మద్యం దుకాణాల వద్దనే మద్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ దాడుల్లో ఎస్సై చంద్రమోహన్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ప్రతాప్ పాల్గొన్నారు.

ఏపీపీఎస్ఏ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - రాజాం: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాజాం నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం శ్రీ విద్యానికేతన్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రాజాం నియోజకవర్గానికి సంబంధించిన కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా బెవరా ఈశ్వరరావు (వివేక్ మాస్టర్ మైండ్ స్కూల్, వంగర), కార్యదర్శిగా నడికొప్పుల తారకేశ్వరరావు (జ్ఞాన జ్యోతి విద్యాలయం, రాజాం), కోశాధికారిగా ఎం. కిషోర్ (శ్రీవత్స స్కూల్, రాజాం), ఉపాధ్యక్షురాలిగా జె.రాజేశ్వరి (సృజన విద్యాలయం, కంచరం), జాయింట్ సెక్రటరీగా పొట్ట అప్పలరాజు (లిటిల్ ఫ్లవర్ స్కూల్, రాజాం) ఎన్నుకోబడ్డారు. సమావేశంలో ఏపీపీఎస్ఏ ఇప్పటివరకు సాధించిన విజయాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు, భవిష్యత్తులో ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధి, సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ తమ్మినేని సింహాచలం, స్టేట్ కౌన్సిల్ కోఆర్డినేటర్ రామ్మోహన్ రావు, ఉత్తరాంధ్ర అధ్యక్షులు ఇనుపల గణపతిరావు, శ్రీకాకుళం

జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడి సత్యనారాయణ, విజయనగరం జిల్లా అధ్యక్షులు గట్టి పాపారావు, స్టేట్ సెక్రటరీ కెల్లా మన్మథరావు, విజయనగరం జిల్లా కోశాధికారి కాశి నాయుడు, రాజాం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు బసవరాజు పాల్గొన్నారు. అలాగే రాజాం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 25 మంది కరస్పాండెంట్ మిత్రులు ఈ సమావేశానికి హాజరై, ఏపిపిఎస్ఏ బలోపేతానికి తమ సహకారం అందించేందుకు సన్నద్ధత వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
పేజి : 3
విజయనగరం
శుక్రవారం, 26 డిసెంబర్ 2025

ఆర్సిఎం, సిబిఎం చర్చిల్లో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు.సాటి మనుషులపట్ల ప్రేమ, దయ,కరుణ చూపాలని ప్రపంచానికి శాంతి సందేశాన్నిచ్చిన యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ,సోదర,సోదరీ మణులకు ఎమ్మెల్యే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాజాం బొబ్బిలి రోడ్డులో గల ఆర్ సీఎం చర్చి, పోలీస్ స్టేషన్ రోడ్డు లో సిబిఎం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ ను కట్ చేసి,క్రైస్తవులకు తినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మొదటిసారిగా క్రైస్తవులకు గౌరవ వేతనాన్ని అందించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు.కూటమి ప్రభుత్వం పాస్టర్లకే పరిమితం కాలేదు. క్రిస్టియన్ మైనార్టీ సమాజం మొత్తానికి ఆర్థిక భరోసా కల్పించే దిశగా రూ.22 కోట్లు ఖర్చు చేసి 44,612 మందికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిందన్నారు. కూటమి ప్రభుత్వం తన తొలి నిర్ణయాల ద్వారానే ఇచ్చింది. ప్రత్యేకంగా క్రిస్టియన్ సమాజం విషయంలో గతంలో నిలిచిపోయిన హామీలను తిరిగి పట్టాలెక్కించడం ద్వారా కూటమి ప్రభుత్వం నిబద్ధతను చాటిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. సీఎం చంద్రబాబు లౌకిక విధానాలు అనుసరిస్తూ అన్ని మతాల ఆచారాలను గౌరవిస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. మైనార్టీ వర్గాల గౌరవం, భద్రతను కాపాడటానికి ప్రభుత్వం ఇన్ని చర్యలు చిత్తశుద్ధితో తీసుకుంటుందన్నారు. ప్రతీ క్రైస్తవ భక్తుడు జెరూసలెం యాత్రకువెళ్లాలనేది ఒక కల,చాలా మంది ఆర్థిక స్థోమత లేక వెళ్లలేకపోతున్నారు. వారి కలలను సాకారం చేస్తూ.జెరూసలెం వెళ్లే క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. కుటుంబ ఆదాయం రూ. 3 లక్షల లోపు ఉంటే వారికి రూ.60 వేలు ఇస్తుంది. కుటుంబ ఆదాయం రూ.3 లక్షలు దాటితే వారికి రూ.30 వేలు ఇస్తుంది. క్రిస్మస్ హైటీ కార్యక్రమ నిర్వహణకు కూటమి ప్రభుత్వం జిల్లాకు రూ.2 లక్షల చొప్పున విడుదల చేసిందన్నారు.క్రైస్తవులకు సంబంధించి తలమానికంగా ఉన్న క్రిస్టియన్ భవన్ కు 2010లో చంద్రబాబు గుంటూరులో రూ.16 కోట్లతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. కానీ గత ప్రభుత్వం వచ్చాక ఆ క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రూ.10 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.సీఎం చంద్రబాబు పాస్టర్లకు చెల్లించాల్సిన రూ.51 కోట్ల గౌరవ వేతన బకాయిలను లబ్ధిదారులకు విడుదల చేసారన్నారు.కూటమి ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అర్హులకు పథకాలు వర్తింపజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, మత పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేమ కరుణ, క్షమాపణ సమ్మిళతమే

పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రేమ,కరుణ,క్షమాపణ సమ్మిళతమే క్రీస్తు జననం క్రిస్మస్ అని సైంట్ ఆండ్రూస్ లుదరన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్ అన్నారు.క్రిస్మస్ పర్వదిన సందర్భంగా స్థానిక మహారాణి పేటలో లూథరన్ చర్చ్ లోచర్చ్ ఏ ఈ ఎల్ సి డెలిగేట్ జె సి రాజు ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అథితులుగా హాజరైన రోటరీ ఫౌండేషన్ చైర్మన్ జి శ్రీనివాసరావు ,ఎన్ అర్ ఐ హాస్పిటల్ సి ఈ ఓ శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ హరికొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియచేసారు. తరువాత పాస్టర్ జాన్ విక్టర్ సందేశాన్నిస్తూ ప్రజలంతా ప్రేమ, క్షమా గుణం కలిగి ఉండి వాటిని ఇతరులకు చూపించాలని అన్నారు. ఇతరులను ప్రేమించకుండా మంచి సమాజాన్ని ప్రేమించలేమని క్రీస్తు ప్రభువు అవధులు లేని ప్రేమ ద్వారానే ప్రపంచాన్ని గెలిచారన్నారు. డెలిగేట్జె జె సి రాజు మాట్లాడుతూ ప్రపంచ శాంతికి దోహదం చేసే ది మానవుల పట్ల ప్రేమ కలిగి ఉండటమే నని అన్నారు. దివి నుండి భూమిమీద ఉధ్భవించిన ప్రేమా స్వరూపుడే క్రీస్తు ప్రభువని అన్నారు. బాలికలు వేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హాజరైన వారందరికీ జె సి రాజు దంపతులు బహుమతులు పంపిణీ చేశారు. అధితులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పెంకి రాజు, డేవిడ్ జె విక్టర్,పి వి ఏ మెర్సీ బాయ్, శేఖర్ జోసెఫ్, చంద్ర కిషోర్, రామ కృష్ణ, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట మండలం లో ఒకే గ్రామంలో ఏడు చెరువుల ఆక్రమణ...

ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరశర్ల

విశాలాంధ్ర- శృంగవరపు కోట(రూరల్) : మండలంలోని కిల్తంపాలెంలో ఏడు చెరువులు ఆక్రమణకు గురైనంతవరకు అధికారుల దృష్టికి రాలేదంటే ఆ గ్రామానికి పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేరు, వీఆర్వో ఏం చేస్తున్నట్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ ఇంజనీర్, ఈవోపీఆర్ ఫీల్డ్ విజిట్ చేయడం లేదా మండల తాసిల్దార్, ఎంపీడీవో కాపాడవలసిన చెరువుల వాస్తవ పరిస్థితిని కింద స్థాయి ఉద్యోగులు, అధికారుల నుంచి తెప్పించుకోకుండా ఎందుకున్నారు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని కిల్తంపాలెం పంచాయతీలోని ఆక్రమణకు గురైన చెరువులను వారి బృందంతో కలిసి గురువారం పరిశీలించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.రైతుల కన్నీళ్ళకు, పశుపక్షాదులు అంతరించిపోవడానికి, భూగర్భ జలాలు తగ్గిపోవటానికి, భవిష్యత్ తరాల మనుగడ ప్రమాదంలో పడటానికి కారణం అవుతున్న వీళ్ళందరికీ ఏ శిక్ష విధిస్తే సరిపోతుందని ప్రశ్నించారు.ఒకపక్క రైతులు చావులు, పశుపక్షాదుల ఆర్తనాదం, భవిష్యత్ తరాల మనుగడ వీళ్ళకి చీమకుట్టినట్టు కూడా ఉండదా, వీళ్ల అసలు మనుషులేనా అనే అనుమానం కలుగుతుందన్నారు రైతులు కోసం, పశుపక్షాదులు కోసం, భవిష్యత్ తరాలు మనుగుడు కోసం ప్రతి ఒక్కరం వీళ్ళ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు వీళ్లకు శిక్ష పడే వరకు పోరాడుదాం, మన చెరువులను మనమే కాపాడుకుందాం అనే నినాదంతో చెరువులను కాపాడుకుందాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

అటల్ బీహార్ వాజ్పేయి 101వ జయంతి ఉత్సవాలు...

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) : భారతమాత ముద్దుబిడ్డ భారతరత్న భారతీయ జనతా పార్టీ ఆవిరాపే అధ్యక్షులు మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి 101వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందరరేగా పార్టీ సీనియర్ నాయకులు డి.సూర్యారావు మాట్లాడుతూ వాజ్పేయి గారు ఉత్తమ పార్లమెంటేరియన్ గా మంచి వ్యక్తి గా కవిగా పరిపాలన దక్షకుడుగా రాజనీతిజ్ఞుడుగా ఈ దేశానికి ఎనలేని సేవలు అందించారని ఆయన ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఎన్డీఏ కూటమి నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొనసాగిస్తున్నారని అలాగే ఆయన జయంతి రోజునే సుపరిపాలన దినోత్సవం గా అమలు చేస్తున్నారని అలాగే ఆయన జయంతి సందరరేగా ఈ నెల 19 నుంచి 25 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాయని అన్నారు పార్టీ నాయకులు చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకి ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా దేశంలో ఉన్న అన్ని గ్రామాలకు రహదారుల సదుపాయం కల్పించారని అన్నారు వేపాడ మండల అధ్యక్షులు ఎల్ పవన్ శర్మ మాట్లాడుతూ పోక్రాన్ అను ఒప్పందం కావచ్చు కార్గిల్ యుద్ధం కావచ్చు కర్మచారి వ్యవస్థ రద్దు చేయడం కావచ్చు అనేక సంస్కరణలు ఈ దేశానికి తీసుకొచ్చి గొప్ప నాయకుడు అనిపించుకున్నారని అన్నారు ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట (రూరల్): పట్టణములోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైసీపీ నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కూనిరెడ్డి వెంకట్రావు తన తండ్రి కూనిరెడ్డి సన్ని బాబు జయంతిని పురస్కరించుకొని సామాజిక హాస్పిటల్లో గురువారం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు కదారి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు. ..